DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, అక్టోబర్ 15, 2025

# గిరిజన కార్మికుల కడుపు కొడతారా

- మంత్రులు, ఎమ్మెల్యేలు లక్షల్లో జీతాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- గిరిజన కార్మికుల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలి
- 33వ రోజుకి చేరిన డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మె



8లో

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు తలపెట్టిన గిరిజన హాస్టల్ వర్కర్ల 72 గంటల నిరవధిక ధర్నా రెండో రోజూ ఉధృతంగా కొనసాగింది. ఉదయం నుంచే వందలాది మంది వర్కర్లు ఐటిడిఏ గేటు వద్ద బైఠాయించి అధికారులు కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. సమ్మె స్థలంలోనే టిఫిన్, భోజనం చేయగా రాత్రి బస కూడా అక్కడే చేయనున్నట్లు జేఏసీ ప్రకటించింది. సమ్మెకు వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు పార్టీలకు అతీతంగా సమ్మెకు మద్దతు ప్రకటించారు. - భద్రాచలం, (డీడీ9 వార్త)



# పర్ణశాల వారధికి అవినీతి మబ్బులు

## నాసిరకంగా తూరుబాక బ్రిడ్జి నిర్మాణ పనులు

- అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కు
- సుమారు రూ. 2కోట్ల 75 లక్షలు నిర్వీర్యమేనా?
- మచ్చుకైనా కనపడని ఆర్ అండ్ బీ శాఖ పర్యవేక్షణలు
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటాలు
- పర్ణశాలకి వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి
- సీతారాములు వనవాస క్షేత్రం నిత్యం భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతం
- తూతూ మంత్రంగా పనులు కానిచ్చేసారంటూ ఆరోపణలు
- క్వాలిటీ కంట్రోల్ చెకింగ్ తప్పని సరి అంటున్న ఆ ప్రాంత వాసులు

2లో



భద్రాచల దర్శనం సంపూర్ణ ఫలితం పొందాలంటే పర్ణశాల సందర్శన తప్పనిసరి అని అంటారు అంతటి ప్రాధాన్యత పొందిన ప్రాంతం ఇది ఎందుకంటే రాముడి పాదాలు తాకిన నేలను చూడటం, ఆయన వనవాస జీవనాన్ని స్మరించుకోవడం ఒక ఆధ్యాత్మిక పునీత అనుభూతి కలిగిస్తుందని భక్తుల భావన అంతటి చరిత్రాత్మక ప్రాంతానికి నిత్యం వందలాది మంది భక్తులు ప్రయాణించే రహదారి పై తూరుబాక వద్ద ఆర్ అండ్ బి శాఖ సుమారు రూ. 2 కోట్ల 75 లక్షల వ్యయంతో చేపట్టినటువంటి బ్రిడ్జి నిర్మాణ పనులలో అవినీతి వీర తాండవం చేస్తుందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి అధికారులు పర్సంటేజీల కోసం కక్కుర్తి పడి పర్యవేక్షణ లేకపోవడం వల్ల కాంట్రాక్టర్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలు తుంగలో తొక్కి చేపట్టినటువంటి నిర్మాణాల్లో నాణ్యత లోపించడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని అంటున్నారు.

- డిడి9, వార్త భద్రాచలం

## విఫలమైన నక్సల్స్ కుట్ర

మావోయిస్టుల కుట్ర ను భగ్నం చేసిన భద్రత బలాలు



6లో

## నిషేధిత మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎదుట ఆరుగురు సభ్యుల లొంగుబాటు

2లో



## శ్రీరామ నామ స్మరణతో భద్రాద్రి పులకించింది

- అట్టహాసంగా, వైభవోపేతంగా భద్రగిరి ప్రదక్షిణ
- 800 మంది భక్తులతో కనుల పండుగగా భద్రగిరి ప్రదక్షిణ

5లో

## రామగుండం అభివృద్ధి తెలంగాణ రోల్ మోడల్

- మౌలిక సదుపాయాల కల్పనలో నో కాంప్రమైజ్
- ప్రజా అవసరాల దృష్ట్యా కఠిన నిర్ణయాలు
- బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే కుంటుపడిన అభివృద్ధి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

7లో





# పర్ణశాల వారధికి అవినీతి మబ్బులు

## నాసిరకంగా తూరుబాక బ్రిడ్జి నిర్మాణ పనులు





- అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కు
- సుమారు రూ. 2కోట్ల 75 లక్షలు నిర్వీర్యమేనా?
- మచ్చుకైనా కనపడని ఆర్ అండ్ బీ శాఖ పర్యవేక్షణలు
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటాలు
- పర్ణశాలకి వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి
- సీతారాములు వనవాస క్షేత్రం నిత్యం భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతం
- తూతూ మంత్రంగా పనులు కానిచ్చేసారంటూ ఆరోపణలు
- క్వాలిటీ కంట్రోల్ చెకింగ్ తప్పని సరి అంటున్న ఆ ప్రాంత వాసులు

**డిడి9 వార్త భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం టు పర్ణశాల వెళ్లే ప్రధాన రహదారిపై జరుగుతున్న తూరుబాక బ్రిడ్జి నిర్మాణ పనులలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది సుమారు రెండు కోట్లు 75లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు అండ్ బిల్డింగ్స్ శాఖ చేపట్టిన ఈ పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే పనులు నాసిరకంగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు నిర్మాణ పనుల్లో వినియోగించాల్సిన మెటీరియల్ నాసిరకమైనది పలుమార్లు అధికారుల దృష్టికి ఆ ప్రాంత వాసులు తీసుకెళ్లిన వాటి పై చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రాజెక్టు మొదలైన నాటి నుంచే కాంట్రాక్టర్లు అధికారులు ఒక ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోందని అధికారులు కి వచ్చే పర్సంటేజ్ ల కోసం కక్కుర్తి పడి వందలమంది ప్రాణాలను పణంగా పెట్టడం దారుణమని అంటున్నారు ఇలాంటి పనులు అంటే ప్రజలు నిత్యం తిరుగుతూ రద్దీగా ఉండే పనులకు నిపుణుల పర్యవేక్షణలో A1 కాంట్రాక్టర్ ప్రొఫైల్ ని చెక్ చేసి బ్యాక్గ్రౌండ్ వెరిఫై చేసుకున్న తర్వాతనే పనులు టెండర్ కి ఆహ్వానిస్తారు కానీ ఇప్పుడు చేస్తున్న కాంట్రాక్టర్ కి పనులు ఏం చూసి టెండర్ కి పిలిచి పనులు కట్టబెట్టారని ప్రశ్నిస్తున్నారు ఇక్కడ వాసులు అన్ని కరెక్టుగా అంత పకడ్బందీగా ఉన్నకానీ కొన్ని సమయాల్లో జరగకూడని నష్టం జరగడం మనం చూస్తూనే ఉన్నాం అలాంటిది అంత నిర్లక్ష్యం ఇక్కడ పనులలో ఎందుకని ఏజెన్సీ అని చులకన భావమా లేక ఎవరు వచ్చి అడుగుతారులే అని ఇష్టానుసారంగా నిర్మాణాలు జరిపి ప్రాణాలు మీదకు తెస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొందరు. స్పెషలిస్ట్ పర్యవేక్షణలో జరుగాల్సిన పనులు కాగితాల పైనే పరిమితమైపోయాయి అని ప్రాజెక్టు మొదలైన నాటి నుంచే కాంట్రాక్టర్ల ప్రవర్తన, అధికారుల నిర్లక్ష్యం ప్రజల్లో అనుమానం కలిగించిందని చెబుతున్నారు. సిమెంట్ మిక్సింగ్ సరైన నిష్పత్తిలో చేయకపోవడం, స్తంభాల ఫౌండేషన్ బలహీనంగా ఉండటం, నాణ్యమైన మెటీరియల్ వాడకపోవడం వంటి కారణాల వలన జరుగుతున్నటువంటి నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని ప్రాంత వాసులు చెబుతున్నారు ప్రాజెక్టు బాధ్యత వహిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు ఫీల్డ్ కి రాకపోవడం, సైట్ ఇన్స్పెక్షన్ లేకుండా కాంట్రాక్టర్లకు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చేయడం వల్ల పనులు నాణ్యత కోల్పోయాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఎస్టిమేషన్ లో ఇచ్చిన మెటీరియల్ ఒకటి నిర్మాణం లో వాడుతున్న మెటీరియల్ మరొకటి అని అవి భయటకు కనపడకుండా గ్రేడ్ లు మార్చి తక్కువ రేట్ తో వచ్చే మెటీరియల్ ని వినియోగించినట్లుగా ఎవరైనా వచ్చి అడిగినప్పుడు మాత్రమే అవి వినియోగిస్తారని స్థానికులు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. క్వాలిటీ కంట్రోల్ నామమాత్రంగా కాకుండా శ్రద్ధ తీసుకుని ఈ పనులలో జరిగిన అవినీతి ని భయటకి వెలికితియ్యాలని అవినీతి నిర్మాణాలు జరిపే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టి అవినీతి అధికారుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠం తో కోరుతున్నారు

### సేఫ్టీ లేదు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు

సుమారు 10 మీటర్ల పొడవు బ్రిడ్జ్ ఎక్కేందుకు ఒక నిచ్చెన కూడా ఏర్పాటు చేయకుండా రాడ్లు మధ్యలోంచి పైకి ఎక్కి ప్రమాదపుటంచుల్లో నిలబడి పైకి వెళ్ళడం చూస్తే వొళ్ళు ఎలాంటి వారికైనా జలదరించాల్సిందే అని అంటున్నారు అంతే కాదు అంత పైన పని చేస్తున్నటు వంటి తాపీ మేస్త్రీలకు కానీ కూలీలకు కానీ హెల్మెట్ లు సేఫ్టీ షూస్ కనీసం హ్యాండ్ గ్లౌజేస్ లేకుండా పనులు చేపించడం ఏమిటని ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు కనీస సేఫ్టీ వస్తువులు లేకుండా పనులు జరపడం పట్ల పెదవిరుస్తున్నారు.







# సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- **బిజెపి నాయకుడు మైదం శ్రీకాంత్**

**భూపాలపల్లి అక్టోబర్ 14 (డిడి 9 వార్త )**




మండలంలో నెలకొన్న విద్యాపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మై దం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టినటువంటి నిరాహార దీక్షకు ఆయన హాజరై విద్యార్థి నాయకులకు దండలు వేసి దీక్ష ప్రారంభించి సంఘీభావం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల లో విద్యార్థులకు హాస్టల్ వసతి అలాగే కళాశాలలో టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలని, మండల కేంద్రంలోని హై స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం కు సమీపంలోఉన్నటువంటి వైన్ షాపు, బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలని అన్నారు. నూతన బస్టాండ్ ను ప్రారంభించి విద్యార్థులకు రవాణా సౌకర్యం మెరుగ్గా ఉండేలా స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేని యెడల రాబోవు రోజులలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రిం చారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా మండల నాయకులు గుండా సురేష్, రాయిని శ్రీనివాస్,వల్లాల ప్రవీణ్,ఓదెల శ్రీహరి,చింతల రాజేందర్,కింసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# డైలీ వేజ్ వర్కర్ల కు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి




- **ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం డిమాండ్**
- **డైలీ వేజ్ వర్కర్లు సమ్మెకు మద్దతుగా విద్యార్థులతో ర్యాలీ**

**భద్రాచలం, అక్టోబర్ 14 డిడి9 వార్త**

గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. జీతాలు తగ్గించడం సరైనది కాదని, తక్షణమే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు మద్దతుగా పట్టణంలో ఎస్ఎఫ్ఐ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఏజిఎస్) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ, సభ నిర్వహించారు.

ఎస్ఎఫ్ఐ నాయకులు కొప్పుల రవీందర్, టిఏజిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కుంజ శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికుల జీతాలు తగ్గించి వారి కుటుంబాలను రోడ్డున పడేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని వారు ప్రశ్నించారు.

12 నెలలుగా జీతాలు చెల్లించకుండా గిరిజన కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం, ఇప్పుడు జీతాలు తగ్గిస్తారా అని నిలదీశారు. అమాయక గిరిజన వర్కర్లతో రోజుకు 12 నుంచి 16 గంటలు అదనపు పనులు చేయించడం, వారిని వేధింపులకు గురిచేయడం సహించేది లేదని హెచ్చరించారు. డైలీ వేజ్ వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ, టిఏజిఎస్ సంపూర్ణంగా అండగా నిలుస్తాయని ప్రకటించారు.

**విద్యార్థులతో వంటలు, వెట్టి చాకిరీ చేయించొద్దు..!**

డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో ఉన్న కారణంగా, గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో విద్యార్థులతో వంటలు చేయించడం, వెట్టి చాకిరీ చేయించడం సరికాదని నాయకులు హెచ్చరించారు. ఉన్నత లక్ష్యాలతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పించిన మధ్యతరగతి తల్లిదండ్రుల ఆశయాలను దెబ్బతీయడం తగదన్నారు. వర్కర్లు లేకపోవడం వల్ల రుచికరమైన భోజనం అందక విద్యార్థులు చదువుకోవడానికి వెనకడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన ద్వంద్వ విధానం వీడాలని, డైలీ వేజ్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మడకం సతీష్, టి ఏ వి ఎస్ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి సున్నం ప్రవీణ్, నాయకులు జోడి నవీన్, కుంజ చంద్ర ప్రసాద్, సోయం గణేష్, గుండి ముత్యాలరావు, కోడి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరిగి సొంత గూటికి చేరిన కనుకు సాగర్ బీఆర్ఎస్‌లో చేరిక




**దుమ్ముగూడెం అక్టోబర్ 14 ( డిడి 9 వార్త )**

గత సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతానగరం గ్రామానికి చెందిన కీలక కార్యకర్త కనుకు సాగర్ మంగళవారం తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారు. గతంలో తాను చేసిన పోరపాటును గుర్తించిన ఆయన, సొంత పార్టీలోకి తిరిగి చేరడానికి గత కొన్ని రోజులుగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో చర్చలు జరిపి మంగళవారం నాడు స్థానిక బీఆర్ఎస్ నాయకుల అనుమతితో కనుకు సాగర్ మంగళవారం అధికారికంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల పార్టీ కన్వీనర్ కణితి రాముడు, కోకన్వీనర్ ఎం.డి జానీ పాషా సమక్షంలో కనుకు సాగర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మండల కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ... తమ పార్టీ సిద్ధాంతాలను, స్థానిక అభివృద్ధిని గుర్తించి సాగర్ తిరిగి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. పార్టీలో ఆయనకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల కోకన్వీనర్ వాగే కృష్ణ, బీసీ సెల్ మండల కన్వీనర్ తంతరపల్లి వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ నాయకులు నూపా సీతయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

- **- మహాదేవపూర్ మండలం ఎస్సి సెల్ అధ్యక్షుడు లేతకరి రాజు ఆధ్వర్యంలో**
- **- మంథనిలో కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు**

**కాటారం అక్టోబర్ 14 (డి డి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నగునూరి రమేష్ మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు . కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్ బాబు కండువ కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువకులు పార్టీలో ఉండి పార్టీకి అన్ని విధాలుగా సహాయం చేయాలని అన్నారు . స్థానిక సంస్థల ఎన్నికలవేళ టిఆర్ఎస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన రమేష్ గౌడ్ పార్టీని వేయడంతో భారీ దెబ్బ తగిలినట్టు అయింది అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు



## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**కాటారం అక్టోబర్ 14 (డి డి 9 వార్త)**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లో ని బిసి బాలుర వసతిగృహం లో విద్యార్థులకు బ్రాహ్మణ పల్లి ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, మలేరియా, డెంగీ రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వంటశాల, స్నానాలు గదులు మరుగుదొడ్లు పరిశీలించి, హెల్త్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పొగాకు వినియోగం వలన కలిగే తీవ్రమైన వ్యాదులు పొగాకు నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ హరిణి, హెచ్ ఈ ఓ నాగరాజు, హెల్త్ సూపర్ వైజర్ సమ్ము, హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, వార్డెన్ సాంబయ్య,ఏ ఎన్ యం హేమలత,వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు మాధవి, రుద్ర,శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## PDSU రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి!

**మహబూబాద్,అక్టోబర్ 14,(డిడి9 వార్త):**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పి.డి. ఎస్.యూ రాష్ట్ర నాయకుడు జె. గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు

అక్టోబర్ 28, 29, 30 తేదీలలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ సభలు ఘనంగా జరగనున్నట్లు పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో ఎం. సందీప్, బి. సంపత్, ఏ. మనోజ్, స్రవంతి, శ్రీలక్ష్మి, సరస్వతి, వర్షిత, సిద్ధు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ సెమిస్టర్ ఫీజులు తగ్గించాలి

- **కేయూలో విద్యార్థుల ఆందోళన**

**హనుమకొండ,అక్టోబరు14 :**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలలో చదువుతున్న డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు పెంచిన మొదటి సెమిస్టర్ ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు కేయూలో ఆందోళన చేపట్టారు. కేయూ పరిపాలన భవనం ఎదుట బైఠాయించి అధికారులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. యూనివర్సిటీ ఇచ్చిన ఫీజు పట్టికను అనుసరించకుండా అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేటు డిగ్రీ కాలేజీపై చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్?అసోసియేషన్(డీఎస్ఏ) డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ ఫీజు ప్రకటనలో భారీగా మార్పులు జరిగాయని విద్యార్థుల తల్లిదండ్రులు పేద మధ్యతరగతి కుటుంబాలని వారు పొద్దున లేస్తే ఎర్రని ఎండలో పని చేస్తూ వాళ్ల పిల్లలు బాగా చదువుకోవాలని ఆశతో డిగ్రీలు చదివిస్తుంటే యూనివర్సిటీ అధికారులు మాత్రం ఏమాత్రం కనికరం లేకుండా భారీగా ఫీజులు పెంచుతుంటే పేద కుటుంబాల విద్యార్థులు ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు.

# గోదావరి లో పేరుక పోయిన చెత్త తొలగింపు

- **డి డి 9వార్తకు స్పందన**

**కాటారం అక్టోబర్ 14(డి డి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గోదావరి నది తీరంలో చెత్త పేరుకొనిపోయి దుర్గంధం వెదజల్లుతూ భక్తులు ఇబ్బంది పడుతున్న క్రమంలో గోదావరి లో పేరుకపోయిన చెత్తాచెదారం వార్త ను డి డి 9 వార్త ప్రచురించగా అట్టి వార్తకు స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు స్నాన ఘట్టాల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించారు . దీంతో పలువురు భక్తులు, గ్రామస్తులు డి డి 9 వార్తకు ధన్యవాదములు తెలియజేశారు. గోదావరి తీరం వద్ద భక్తులు దిగడానికి వీలుగా శుభ్రంగా ఉంది.









## కాళేశ్వరం లో కాలసర్ప దోష పూజల సందడి

**కాటారం అక్టోబర్ 14 (డి డి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ మండలం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయం లో మంగళవారం నాడు కా లసర్ప పూజల సందడి నెలకొంది. ముందుగా భక్తులు గోదావరి తీరంలో స్నానాలు చేసి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేసి దీపాలు వదిలారు. అనంతరం ప్రధాన ఆలయం ఆవరణ లో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయం వద్ద కాలసర్ప పూజలు చేశారు. కొంతమంది భక్తులు నవగ్రహాల వద్ద నవగ్రహ పూజలు చేశారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఆలయంలో గతం లాగే మళ్లీ 300 రూపాయల అభిషేక టికెట్లను పునప్రారంభం చేయగా భక్తులు 300 రూపాయల అభిషేక టికెట్లను తీసుకొని అభిషేక పూజలు చేసుకున్నారు.



## నిషేధిత పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



- **-డిఎస్పి సూర్యనారాయణ**

**కాటారం అక్టోబర్ 14 (డిడి వార్త )**

గ్రామాల్లో నిషేధిత పదార్థాలు అయినా గుడుంబా గుట్కా తదితర పదార్థాలను విగ్రహిస్తే ఘటన చర్యలు తీసుకుంటామని కాటారం డిఎస్పి సూర్యనారాయణ హెచ్చరించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా ఈరోజు మహాదేవపూర్ మండలం లోని ఎడపల్లి ని కాటారం డి.ఎస్.పి సూర్య నారాయణ , మహదేవ్ పూర్ సీఐ వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ఏ విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన, నిషేధిత వస్తువుల వ్యాపారాలు నిర్వహించిన చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామం లోని కూడలి వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. గ్రామంలోకి అనుమానితులు, కొత్తవారు ఎవరు వచ్చిన పోలీసులకు సమాచారం అందించాలని, అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం తప్పకుండా తెలియజేయాలని తెలిపారు., ఊరి లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అని, వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.. పది లీటర్ల నాటు సారా ను సీజ్ చేశారు , నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు . ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై శశాంక్ , పలిమల ఎస్సై రమేష్,, కాలేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి , సివిల్, టీజీఎస్పి పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామ స్మరణతో భద్రాద్రి పులకించింది





- అట్టహాసంగా, వైభవోపేతంగా భద్రగిరి ప్రదక్షిణ
- 800 మంది భక్తులతో కనుల పండుగగా భద్రగిరి ప్రదక్షిణ

**భద్రాచలం, అక్టోబర్ 14 (డిడి9 వార్త):**

దక్షిణ అయోధ్యగా ఖ్యాతిగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఈరోజు భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రమైన 'పునర్వసు' పురస్కరించుకొని, భక్త రామదాసు ట్రస్టు ఆధ్వర్యంలో, దేవస్థానం సహకారంతో భద్రగిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక ఘట్టంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచే కాక, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుమారు 800 మంది భక్తులు పాల్గొని రామనామ స్మరణతో పురవీధుల్లో ప్రదక్షిణ చేశారు. పురవీధుల్లో ప్రారంభమైన ఈ భద్రగిరి ప్రదక్షిణ భక్తుల కోలాహలం, ఆధ్యాత్మిక వాతావరణంలో కనుల పండుగగా సాగింది.

భక్తులు భద్రాచలం ఆలయం చుట్టూ, పురవీధుల్లో ప్రదక్షిణ చేస్తూ శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. మరుగున పడిన భద్రగిరి ప్రదక్షిణకు పునరుజ్జీవం ఈ సందర్భంగా భక్త రామదాసు వారసులు, ట్రస్టు ప్రతినిధి కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, భద్రాచలం ఆలయ నిర్మాణకర్త కంచర్ల గోపన్న (భక్త రామదాసు) ఆ రోజుల్లోనే ఆలయంలో అనేక ఉత్సవాలు, కార్యక్రమాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటిలో ఎంతో పవిత్రమైన భద్రగిరి ప్రదక్షిణ కాలక్రమంలో మరుగున పడిపోయిందని తెలిపారు. తాను, భక్త రామదాసు వారసుడిగా ఆరు నెలల క్రితం కేవలం 30 మంది భక్తులతో ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని పునరుద్ధరించానని వివరించారు. దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ,

నేడు 800 మంది భక్తులతో కమనీయంగా, కన్నుల పండుగగా ఈ కార్యక్రమం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.భక్త రామదాసు ఏ విధంగానైతే భద్రాచలం రామ నామాన్ని, శ్రీ రాముని విశిష్టతను, ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఎలా అయితే వ్యాపింపజేశారో, అదే సంకల్పంతో రామ నామాన్ని నలుమూలలా చేరేలా కృషి చేస్తామని కంచర్ల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఈవో దామోదర్రావు, ఆలయ సిబ్బంది, అర్చకులు, వేద పండితులు, భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేలాది మంది శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.



# అధైర్యపడొద్దు అండగా ఉంటాము

**అక్టోబర్ 14. డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

*నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమత్తం 4000 వేల రూపాయలు.అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్.

వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా లో గత రెండు నెలల కాలంగా నిరుపేద ST కుటుంబనికి చెంది.ఆరోగ్య సమస్యలతో బాధపడుతు. ఇబ్బందిపడుతున్న.



పూణెం రామ్మూర్తి కుటుంబానికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తంసహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద 4000 వేల రూపాయలు. అందజేసి.నీరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు.సోలం సుధాకర్, సొలం ఓంపతి .పోడెం సురేష్. మాటూరి వెంకటేష్. సొలం సతీష్. మాటూరి వెంకటేష్. బంద రాము. గగ్గురి రమేష్. బట్ట నారాయణ. దర్రాజు దామోదర్. చీడెం పుల్లయ్య.బట్ట శేఖర్. సొలం చంటి. పూణెం రాజేష్. బట్ట నాగేస్. బట్ట శ్రీనివాసరావు. కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, పుణ్యం లక్ష్మణరావు. బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు.ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు గురుమూర్తి. మంచెర్ల నరేష.బట్ట పురుషోత్తం. బంద శ్రీకాంత్. కొప్పుల ప్రసాద్. మంచర్ల రమేష్. మంచర్ల జక్కులు. మాటూరి సుదర్శన్. మంచర్ల అబ్బరాజు. కుంట సందీప్. బంధ సాంబం. కుంట సంపత్. సొలం నాగేశ్వరరావు . మంచెర్ల వెంకటేశ్వర రావు. కొంగురి శాసంత్. కంటం ప్రణయ్. లంజపల్లి చంటిబాబు. గుద్దేటి చరణ్.ఇండ్ల శివకుమార్. గద్దల ధనుంజయ్. కట్టం అభిషేక్. గుద్దేటి అరుణ్. మంచర్ల పురుషోత్తం. మాంచెర్ల రాంబాబు. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోటీల నిర్వహణ
- డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు వ్యాసరచన; అక్టోబర్ 25, 28 వరకు గడువు

**కొత్తగూడెం అక్టోబర్ 14 డిడి9**

వార్త పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ మేకర్లు మరియు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుండి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.

**పోటీ అంశాలు - సమర్పణ వివరాలు**

పోలీసుల త్యాగాలు, విధుల్లో వారి ప్రతిభను తెలిపే విధంగా ఉండేలా ఇటీవల కాలంలో తీసిన మూడు (03) ఫోటోలు మరియు మూడు నిమిషాల (03 నిమిషాలు) నిడివి గల షార్ట్ ఫిలిమ్స్‌ను రాష్ట్రస్థాయి పోటీల కోసం పంపించవచ్చు. ఈ నెల 25వ తేదీ లోపు సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 \ times 8 సైజు ఫోటోలను జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పీఆర్వోకు అందజేయాలని ఎస్పీ సూచించారు.

**నామినేషన్ల కోసం పరిశీలించవలసిన అంశాలు:**

- మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు
- అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన
- ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ
- ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు
- - సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్
- - మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు మరియు అవగాహన
- గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల వరకు తీసిన ఫోటోలు/షార్ట్ ఫిల్మ్‌స్‌ను మాత్రమే పంపించాల్సి ఉంటుంది.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు (ఆన్‌లైన్‌లో):**

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.

వ్యాసరచన అంశం: “Drugs Menace: Role of Police in Prevention and How Students Can Stay Away from Drugs” (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

సమర్పణ గడువు: విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో సమర్పించాలి.

పోటీలో పాల్గొనే విధానం: కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి, పేరు, విద్యార్హత ఇతర వివరాలు నమోదు చేసి, వ్యాసాన్ని (500 పదాలు మించకుండా) పేపర్‌పై రాసి, దానిని చిత్రం (Image) లేదా పీడీఎఫ్ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయాలి.

పోటీ లింక్: https://forms.gle/jaWLdt2yhNrMpe3eA

ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడంతో పాటు, జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని ఎస్పీ తెలిపారు.మరిన్ని వివరాల కోసం 8712682121 నెంబర్ ద్వారా పీఆర్వోను సంప్రదించవచ్చు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించే ఈ కార్యక్రమాలు, పోటీలలో విద్యార్థులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు విజ్ఞప్తి చేశారు.



# సమస్య పరిష్కారం కోసం పోరాటం ఉధృతం చేస్తాం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
- **ఇసుక లారీల వల్ల ధ్వంసమైన భద్రాచలం నుండి వెంకటాపురం ప్రధాన రహదారి పునర్నిర్మించాలి**
- **సిపిఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 16న " అఖిలపక్ష సమావేశం "**

**దుమ్ముగూడెం అక్టోబర్ 14 డిడి9 వార్త**



మంగళవారం నాడు ఇసుక లారీల వల్ల భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు వంద కిలోమీటర్లు ప్రధాన రహదారి ద్వంసమై ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు, మంగళవారం నాడు సిపిఎం కార్యాలయం (వైయస్ భవన్)లో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది,

ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక అమ్మకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా, రోడ్ల సమస్య పరిష్కారం చేయడం లేదన్నారు, గతనెల ప్రజల ప్రాణాలను రక్షించాలని, ధ్వంసమైన రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో రాస్తారోకోలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశామన్నారు, అదేవిధంగా ములకపాడు నుంచి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర తలపెట్టామని, స్థానిక ఎన్నికల వల్ల తూరుబాక వరకు 12కిలోమీటర్లు పాదయాత్ర జరిగిందని అన్నారు,అదే రోజు భద్రాచలం సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామన్నారు, నియోజకవర్గ ఎమ్మెల్యే , ఎంపీ లు సమస్య పరిష్కారం కోసం ఏమాత్రం క్రృషి చేయకపోవడంతో రహదారుల పరిస్థితి ఇంకా దిగజారిందని అన్నారు,ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారం కోసం ఈనెల 16వ తేదీన భద్రాచలం,చర్ల, దుమ్ముగూడెం మండలాలతో కలిపి నియోజకవర్గ స్థాయిలో భద్రాచలంలో అఖిలపక్ష పార్టీలు, ఆదివాసీ,దళిత, సామాజిక, ప్రజా సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,ఈ అఖిలపక్ష సమావేశంలో భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామని ప్రకటించారు, ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్ల సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం దిగి రావాలని ఆయన డిమాండ్ చేశారు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టక పోవడం విచారకరమని అన్నారుఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎజె రమేష్, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ,గడ్డం స్వామి,సున్నం గంగ,బండారు శరత్,కొర్సా చిలకమ్మ, మండల పట్టణ కమిటీల కార్యదర్శి వర్గ సభ్యులు డి.లక్ష్మి, ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, వాగే ఖాదర్ బాబు, కొమరం చంటి,కారం నరేష్,బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ,నవీన్,వైవి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల లో ఫిట్ ఇండియా

- **సీఆర్‌పీఎఫ్ 81వ బెటాలియన్, సత్యనారాయణపురంలో "ఫిట్ ఇండియా" కార్యక్రమం.**

**చర్ల, సత్యనారాయణపురం, అక్టోబర్ 14 (డిడి 9 వార్త)**



చర్ల మండలం సత్యనారాయణపురంలో సీఆర్‌పీఎఫ్ 81వ బెటాలియన్ "ఫిట్ ఇండియా" కార్యక్రమం నిర్వహించారు. కమాండెంట్ శ్రీ ముకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశారీరక వ్యాయామం మానసిక ఒత్తిడిని తొలగిస్తుందని ఇది వివిధ రకాల వ్యాధులను నివారిస్తుందని, జీవన ప్రమాణాన్ని పెంచడంతోపాటు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.అంతే కాకుండా లైఫ్ స్టైల్ డిసార్డర్స్ (జీవనశైలి సంబంధిత వ్యాధులు), మానసిక రుగ్మతలు, మానసిక ఆందోళన వంటి సమస్యలను నివారించడంలో వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా యువతలో పెరుగుతున్న ఊబకాయం వంటి సమస్యలను అధిగమించడానికి వ్యాయామం చేయాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని, ఈ యాంత్రిక జీవనంలో ఆరోగ్య సూత్రాలు పాటించడం తప్పనిసరని, నిత్యజీవితంలో ఎంత బిజీగా వున్నా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ఆయన చెప్పారు. డిప్యూటీ కమాండెంట్ రాజేష్ డొగ్రా మాట్లాడుతూ వ్యాయామం ఊపిరితిత్తులు మరియు గుండె పనితీరును మెరుగుపరచడంలో ఎంతగానో దోహదపడుతుందని, వ్యాయామం అనేది ఒక పనిలా కాకుండా జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, జీవితంలో క్రీడలను కూడా భాగంగా చేసుకోవాలని ఆయన వివరించారు. కమాండెంట్ ముకేశ్ కుమార్ ప్రజలందరూ "ఫిట్ ఇండియా" కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ రాజేష్ డొగ్రా, ఇన్‌స్పెక్టర్ నరేంద్ర కుమార్ యాదవ్, ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ సింగ్ తో పాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.




# కర్రెగుట్ట...విఫలమైన నక్సల్స్ కుట్ర




- **మావోయిస్టుల కుట్ర ను భగ్నం చేసిన భద్రత బలగాలు**

**చర్ల, అక్టోబర్ 14 (డిడి 9 వార్త )**

చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ ఘడ్ లోని బీజాపూర్ జిల్లా, కర్రెగుట్టల్లో నక్సల్స్ ఆపరేషన్ చురుకుగా సాగుతోంది. ఈరోజు కర్రెగుట్టలోని ఓ ప్రాంతంలో మావోయిస్టుల భారీ డంపును భద్రతా బలగాలు గుర్తించాయి. ఇటీవల తడపల కొండల్లో ఏర్పాటు చేసిన ఎఫ్ఓబి (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) క్యాంపు నుంచి కోబ్రా 206, సిఆర్పిఎఫ్ 229,153,19 బెటాలియన్ల నేతృత్వంలో కర్రెగుట్ట ప్రాంతంలోని కొండల్లో ఆపరేషన్ చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టుల రహస్య స్థావరాన్ని బలగాలు గుర్తించాయి. అక్కడ నుంచి 51 లైవ్ బి జి యల్ (బ్యారెల్ గ్రేనేడ్ లాంచర్లు), 100 బండిల్స్ హెచ్డి అల్యూమినియం వైరు, 50 స్టీలు పైపులు, 20 ఇనుప షీట్లు, 48 ఇనుప ప్లేట్లు, పెద్ద మొత్తంలో విద్యుత్ వైర్లు, బీజీఎల్ తయారీలో సామాగ్రి, 5 ఐఈడీ ( ఇంప్రోవైస్డ్ ఎక్స్ ప్లూజివ్ డివైస్)లను స్వాధీనం చేసుకున్నారు. ఐఈడీ లను బీడీఎస్ (బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్) బృందం అక్కడికక్కడే నిర్వీర్యం చేసింది. మావోయిస్టులు దాచి ఉంచిన ఈ సామాగ్రి ని స్వాధీనం చేసుకోవడంతో నక్సల్స్ భారీ కుట్ర విఫలమైనట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.


ఏదో పెద్ద దాడికి ప్రణాళిక వేసుకున్న మావోయిస్టులు ఈ సామాగ్రిని రహస్య స్థావరంలో దాచిపెట్టినట్లుగా పోలీసు ఉన్నత అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటన తర్వాత కర్రెగుట్ట ప్రాంతంలో భద్రత బలగాలు ఆపరేషన్ ను ముమ్మరం చేశాయి.



# కొత్తగూడెం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- **డీసీసీ అధ్యక్ష పదవికి నామినేషన్ల స్వీకరణ**

**కొత్తగూడెం అక్టోబర్ 14 డిడి9 వార్త**



కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ - డీసీసీ నియామక ప్రక్రియలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మెన్ పొదెం వీరయ్య తెలిపారు.కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల కోసం అక్టోబర్ 15 బుధవారం రోజున ఉదయం 11:00 గంటలకు కొత్తగూడెం క్లబ్, కొత్తగూడెం పట్టణం నందు ఈ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమం కోసం ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ జాన్సన్ అబ్రహాం గారు (ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ) మరియు పిసిసి నియమించిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు జిల్లాకు విచ్చేస్తున్నారు. వీరు అన్ని నియోజకవర్గాలలో పర్యటించనున్నారు.

ఈ సందర్భంగా జరిగే కొత్తగూడెం నియోజకవర్గ సమావేశంలో, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవికి నామినేషన్లు స్వీకరించనున్నారు.ఏఐసీసీ నిబంధనల ప్రకారం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలలో ఆసక్తి గల వారు నామినేషన్ దాఖలు చేయవచ్చు.ఈ ప్రత్యేకమైన, ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి గారు కూడా హాజరవుతారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ కోరింది.

# రామగుండం అభివృద్ధి తెలంగాణ రోల్ మోడల్!!

- **మౌలిక సదుపాయాల కల్పనలో నో కాంప్రమైజ్**
- **ప్రజా అవసరాల దృష్ట్యా కఠిన నిర్ణయాలు**
- **బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే కుంటుపడిన అభివృద్ధి**
- **రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**డీడీ 9వార్త పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 14 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్)**



రామగుండం అభివృద్ధి తెలంగాణ రోల్ మోడల్ గా తీర్చిదిద్దడం తన ప్రధాన ధ్యేయమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్మితమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...... రామగుండం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో నో అవసరాల దృష్ట్యా కొన్ని సందర్భాలలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం తప్పదని తెలిపారు. చరిత్ర కలిగిన రామగుండం ప్రాంతం బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన కుంటు పడిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మి లక్ష ఓట్లు వేసి గెలిపించిన ప్రజానీకానికి చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని మీడియా సాక్షిగా ప్రజలకు తెలిపారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎదుట ఆరుగురు సభ్యుల లొంగుబాటు**

**కొత్తగూడెం, అక్టోబర్ 14 డిడి9 వార్త**

నిషేధిత మావోయిస్టు పార్టీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న ఆరుగురు (06) మంది సభ్యులు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) గారి ఎదుట లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు శాఖ కల్పిస్తున్న లొంగుబాటు సదుపాయాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకున్న వీరు జనజీవన స్రవంతిలో కలిశారు.



లొంగిపోయిన వారిలో పార్టీ మెంబర్స్ (PMs) - 03, మిలీషియా మెంబర్స్ - 02, సిఎన్ఎం (CNM) - 01 ఉన్నారు.

**- '''ఆపరేషన్ చేయూత''' ద్వారా ఈ ఏడాది గణనీయ లొంగుబాట్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81 & 141 సీఆర్‌పీఎఫ్ (CRPF) బెటాలియన్ అధికారులు సంయుక్తంగా ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జనవరి 2025 నుండి ఇప్పటి వరకు మొత్తం 326 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయి పునరావాస సౌకర్యాలను పొందడం జరిగింది. లొంగిపోయిన వారిలో డివిజనల్ కమిటీ మెంబర్స్ (DVCMs) 04, ఏరియా కమిటీ మెంబర్స్



(ACMs) 22, పార్టీ మెంబర్స్ (PMs) 44, మిలీషియా మెంబర్స్ 122, ఆర్‌పిసి మెంబర్స్ 35, డీఏకేఎంఎస్/కేఏఎంఎస్ఎస్ 47, సిఎన్ఎం మెంబర్స్ 31, జిఆర్‌డి మెంబర్స్ 21 ఉన్నట్లు జిల్లా పోసు వర్గాలు పత్రికా ప్రకటనలో పేర్కొన్నాయి.

**మావోయిస్టు అగ్ర నాయకత్వానికి భారీ పునరావాసం**

తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీసు శాఖ సరెండర్ పాలసికి అనుకూలంగా 'ఆపరేషన్ చేయూత' ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా అక్టోబర్ 10, 2025న లొంగిపోయిన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులైన:

**కుంకటి వెంకటయ్య రమేష్ @ వికాస్ (ఐ/సి ఆఫ్ సౌత్ బస్తర్ డివిసి)**

**- ప్రమాష్ @ వెంకటేష్ (ఐ/సి ఆఫ్ సిఎన్ఎం ఇన్ డికెఎస్‌జెడ్‌సి)**

**- కొర్సా మణి (ఐ/సి ఆఫ్ జనతాన్ సర్కార్, సౌత్ బస్తర్ డివిసి)** లకు పునరావాసంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి లొంగిపోయిన రోజున రూ. 20 లక్షల రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది.

**తక్షణ సహాయం, పునరావాసం**

ఈరోజు లొంగిపోయిన ఆరుగురు (06) మంది మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికీ రూ. 25 వేల రూపాయల చొప్పున మొత్తం నగదు రూ. 1,50,000/ ఇవ్వడం జరిగింది. తదుపరి వారి ర్యాంకుల వారీగా మిగతా నగదును, ఆధార్ కార్డులు మరియు బ్యాంక్ అకౌంట్‌లు వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో చెక్కుల రూపంలో జమ చేయబడుతుందని పోలీసులు తెలిపారు.

**అజ్ఞాతంలోని వారికి పోలీసుల విజ్ఞప్తి**

తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీసు శాఖ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయి శాంతియుత జీవనం గడపాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నాయని, మారుమూల గిరిజన ప్రాంతాలకు కూడా రోడ్డు, పాఠశాలలు, వైద్యశాలలు, తాగునీరు మరియు విద్యుత్తు సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు.ఆదివాసీ ప్రజలు నమ్మకంతోనో, భయంతోనో మావోయిస్టు పార్టీకి సహకరించినా వారి ప్రాంతాలు అభివృద్ధి చెందవని, కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని పోలీసులు విజ్ఞప్తి చేశారు. "అభివృద్ధితో కూడిన ప్రజల శాంతియుత జీవనం" తమ నినాదమని పోలీసులు స్పష్టం చేశారు.

# గిరిజన కార్మికుల కడుపు కొడతారా

- **మంత్రులు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు**
- **– సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
- **గిరిజన కార్మికుల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలి.**
- **33వ రోజుకి చేరిన డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మె**

**భద్రాచలం, అక్టోబర్ 14 (డీడీ9 వార్త)**



భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు తలపెట్టిన గిరిజన హాస్టల్ వర్కర్ల 72 గంటల నిరవధిక ధర్నా రెండో రోజూ ఉధృతంగా కొనసాగింది. ఉదయం నుంచే వందలాది మంది వర్కర్లు ఐటిడిఏ గేటు వద్ద బైఠాయించి అధికారులు కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. సమ్మె స్థలంలోనే టిఫిన్, భోజనం చేయగా రాత్రి బస కూడా అక్కడే చేయనున్నట్లు జేఏసీ ప్రకటించింది. సమ్మెకు వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు పార్టీలకు అతీతంగా సమ్మెకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ – "మంత్రులు, ఎమ్మెల్యేలు నెలనెలా లక్షల్లో జీతాలు తీసుకుంటూ గిరిజన కార్మికుల కడుపు కోయడం దారుణం. ఇది దుర్మార్గమైన చర్య. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి జీతాలు పునరుద్ధరించాలి. డైలీ వేజ్ వర్కర్లకు టైమ్ స్కేల్ ఇవ్వాలి, ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 అమలు చేయాలి. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమం ప్రారంభిస్తాం" అని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ, "గిరిజన వర్కర్ల సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తాం. సిపిఎం అండగా నిలుస్తుంది" అని తెలిపారు. అలాగే సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె. రమేష్ మాట్లాడుతూ – "33 రోజులుగా సమ్మె చేస్తున్న గిరిజన వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికైనా పర్యటించినా అడ్డుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జీతాలు పెంచడం బదులు తగ్గించడం చరిత్రలో చెత్త రికార్డు" అని విమర్శించారు. ఆదివాసి సంఘాల నాయకులు పూనెం కృష్ణ, పాయం రవి వర్మ, గౌరీ నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ – "గిరిజన ఎమ్మెల్యేలు నిద్రలేచి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలి. భద్రాచలం ఐటిడిఏ పరిధిలో పాత పద్ధతిలో జీతాలు ఎందుకు చెల్లించడం లేదు? ఐటిడిఏ అధికారులు గిరిజన ద్రోహులు అవుతున్నారు" అని మండిపడ్డారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ – "వర్కర్లు సమ్మె చేయడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల భోజనాలు, పాఠాలు దెబ్బతింటున్నాయి. ఈ దుస్థితికి ప్రభుత్వం బాధ్యత వహించాలి అని ప్రభుత్వం ను హెచ్చరించారు. కార్మికుల వేతనాలు పెంచి వర్కర్లను శాశ్వతం చేయాలి" అని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో భద్రాచలం ఆదివాసి సమితి నాయకులు పూణెం వీరభద్రం, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు సిహెచ్. మూర్తి కృష్ణ, యుటిఎఫ్ నాయకులు కొమరం శ్రీనివాస్, అనసూయ, కర్ణ కుమార్, భాష, గిరిజన సంఘ నాయకులు కొజ్జా శ్రీనివాస్, విద్యార్థి సంఘం నాయకులు మడకం సతీష్, సున్నం ప్రవీణ్, సిపిఎం నాయకులు గడ్డం స్వామి, డి.లక్ష్మి, సున్నం గంగా, సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.జేఏసీ జిల్లా కన్వీనర్ కే.బ్రహ్మచారి, బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో వందలాది మంది హాస్టల్ వర్కర్లు పాల్గొని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.







# గిరిజన సంక్షేమ హాస్టల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**భద్రాచలం, అక్టోబర్ 14 ( డిడి9 వార్త )**



గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గత 33 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్మికులు సమ్మె చేస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

**ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ విమర్శ**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుండటం ఈ ప్రభుత్వానికి కార్మికుల పక్షాన ఉన్న నైతికతను స్పష్టం చేస్తోందని అన్నారు. కార్మికులందరికీ తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తమ పార్టీ ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తామని సునీల్ కుమార్ తెలిపారు. రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ గారికి ఈ సమస్యలపై వివరించి, చట్ట సభల్లో వారి ద్వారా ప్రభుత్వానికి విన్నవించి, కార్మికులకు మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ మద్దతు ప్రకటించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, బద్ది బాబి, కొల్లిపాక శివ తదితరులు పాల్గొన్నారు.